

ముగ్గు వేసిన మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు, అతిథులు

ముగ్గుతెచ్చిన సంక్రాంతి శోభ



విజేతలకు నగదు బహుమతులు అందజేస్తున్న ఎస్సై శ్రీలతారెడ్డి, న్యాయనిర్ణేతలు, ఆంధ్రజ్యోతి బృందం

- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన
- భారీ సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు
- సందడిగా కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్‌ఎంసీ గ్రౌండ్
- ముగ్గులను పరిచయం చేసిందే ఏబీఎన్-ఆంధ్రజ్యోతి : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





రంగవల్లులతో కళకళలాడుతున్న గ్రౌండ్

కూకట్‌పల్లి జోన్ బృందం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పట్టణాలు, నగరాల్లోని ప్రజలకు ముగ్గులు వేయాల్సిన అవశ్యకత గురించే ప్రచారం కల్పించింది మొట్టమొదటగా 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' అని చెప్పొచ్చని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు, గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్టవారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలో 100మంది పాల్గొన్నారు. కార్యక్రమానికి కార్పొరేటర్ మంద డి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రతి డివిజన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. కనుమరుగవుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేస్తున్న కృషి అభినందనీయమని, ఇందులో తాము భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పల్లెల్లో కనిపిం చేముగ్గులు హైదరాబాద్ నగరంలో ఇలా వేడయం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు సంస్కృతి, సంప్రదయాలను పరిచయం చేయాలంటే ఇటువంటి ముగ్గుల పోటీలు అన్నీ ప్రాంతాల్లో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సిటీబ్యూరో ఇన్‌చార్జి చామర్తి మురళి, డిప్యూటీ చీఫ్ సబ్‌ఎడిటర్ కల్యాణ్ దాస్, స్టాఫ్ రిపోర్టర్ కృష్ణయ్య, కూకట్‌పల్లి జోన్ ఇన్‌చార్జి శేఖర్, రిపోర్టర్లు రావెళ్ల హరిబాబు, గింజుపల్లి వేణుమాధవ్, వీఆర్ ప్రసాద్, వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి, రత్నదాస్, సైదులు, అశోక్‌కుమార్, మల్లేష్, హరికృష్ణ, ప్రకటనల విభాగం నుంచి చందలూరి హరిబాబు, కొత్తపల్లి పున్నారావు పాల్గొన్నారు.

ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరూ విజేతలే...

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న, ముగ్గుల వేసిన ప్రతి ఒక్కరూ విజేతలే అని ప్రత్యేక ఆహ్వానితురాలు కేపీహెచ్‌పీ ఎస్‌ఐ శ్రీలతారెడ్డి, ముగ్గుల పోటీల న్యాయనిర్ణేతలు డాక్టర్ కొల్లి శిరీష, యోగా టీచర్, సోషల్ అక్టివిస్ట్ ఉప్పల పాటి అమ్రితవల్లి, సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్, అడ్వైజరీ ప్యానల్ మెంబర్ బసవోజు రేవతి అన్నారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. 100కిపైగా వేసిన ముగ్గులు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. సంక్రాంతి పండగ ఉట్టిపడేలా చెరుకుగడలు. ఎండ్లబండ్లు, గాలిపటాలు. గంగిరెద్దులు.. అమ్మవారి చిత్రపటం పలురకాల రంగులతో వేసిన ముగ్గులతో ఆటస్థల ప్రాంగణమంత నిండిపొయింది. ముగ్గుల పోటీకి హాజరైన న్యాయనిర్ణేతలు మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ బావితరాలకు మన పండుగలను తెలియజేస్తున్న 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' కృషి అభినందనీయమన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రథమ విజేతగా సాయిని శ్యామల రూ. 6వేలు, ద్వితీయ బహుమతి భార్గవి రూ. 4వేలు, తృతీయ బహుమతి ఏ. సరిత రూ. 3 వేలతో పాటు మరికొందరికి కన్సలేషన్ బహుమతులు అందజేశారు.

ఆనందంగా ఉంది



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది. గతంలో కూడా 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నాను. గతంలో తృతీయ బహుమతి కూడా అందుకున్నాను. ఈసారి పోటీల్లో చాలా మంది చక్కగా వేశారు. అయినప్పటికీ పోటీల్లో తొలి విజేతగా నిలవడం ఎంతో సంతోషంగా ఉంది.

- సాయిని శ్యామల, గాజులరామారం

సంక్రాంతి పండగ ఉట్టిపడేలా



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ప్రతిఏడాది నిర్వహిస్తున్న పోటీల్లో పాల్గొంటున్నాను. సంక్రాంతి పండగ ఉట్టిపడేలా వేసిన ముగ్గులకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నందున దానికి అనుగుణంగానే ముగ్గు వేశాను. ముగ్గును చూడగానే సంక్రాంతి పండగ తలపించేలా ఉండడంతో పోటీల్లో ద్వితీయ బహుమతి వచ్చింది. గతంలో మొదటి బహుమతి కూడా అందుకున్నారు. క్రమం తప్పకుండా పోటీలు నిర్వహిస్తున్న 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' కృషి అభినందనీయం

- సీహెచ్. భార్గవి, బాలనగర్

ముగ్గుల పోటీల్లో ప్రతి ఏడాది పాల్గొంటా..



ఏబీఎన్- ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో ప్రతి సంవత్సరం పాల్గొంటాను. ముగ్గుల పోటీల్లో తీవ్ర పోటీ ఉన్నప్పటికీ సంక్రాతి పండగా ముగ్గులో కనిపించేలా కృషి చేశాను. నాతో పాటు పోటీకి వచ్చిన మహిళలు కొంతమంది చాలా చక్కగా ముగ్గులు వేశారు. అయినప్పటికీ నాకు తృతీయ బహుతి రావడం సంతోషంగా ఉంది. ముగ్గుల పోటీలు ప్రతి ఏడాది ఇలానే కొనసాగించాలని కోరుకుంటున్నాను.

- ఏ. సరిత, కూకట్‌పల్లి ఆస్బెస్టస్ కాలనీ

అమ్మవారి వేషధారణలో చిన్నారులు



ఆదివారం కూకట్‌పల్లి రామాలయంలో గోదాదేవి సారే ఉత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మనవరాలు ఐరా, అభిరా అమ్మవారి అలంకరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

- హైదర్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి)

గోదాదేవి అమ్మవారికి సారె



కూకట్‌పల్లి పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో గోదాదేవి అమ్మవారికి భక్తులు సమర్పించిన సారే కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయ్‌తో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

- హైదర్‌నగర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి)

'యువభారతి' ప్రపంచ స్థాయికి ఎదగాలి

- కేవీ రమణాచారి



కార్యక్రమంలో మాట్లాడుతున్న రమణాచారి తదితరులు

ఖైరతాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తున్న యువభారతి ప్రపంచ మహాసభలను నిర్వహించే స్థాయికి ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు, సాహితీవేత్త కేవీ రమణాచారి అన్నారు. యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, సత్కళాభారతి, ఐఎంసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సైఫాబాద్ ఐఎంసీ కళాశాలలో మూడో తెలుగు వెలుగు సమాఖ్య సమావేశం జరిగింది. సత్కళాభారతి వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ.. నేటి పిల్లల్లో తెలుగు భాషపై మక్కువ తగ్గుతోందని, ఏఐ రాకతో వారిలో ఆలోచించే నైపుణ్యం తగ్గుతోందన్నారు. ఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ మాట్లాడుతూ.. మొదట 12 సంస్థలతో ప్రారంభమైన తెలుగు వెలుగు కార్యక్రమంలో నేడు 28 సంస్థలు చేరడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్, సభాధ్యక్షులు ప్రొఫెసర్ వంగపల్లి విశ్వనాథం, యువభారతి అధ్యక్షులు ఆచార్య ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.



సాయినగర్‌లో గుంతలుగా మారిన రోడ్డు



పద్మానగర్‌లో కుంగిన మ్యాన్‌హోల్

సమస్యలతో సతమతం

- పట్టించుకోని అధికారులు
- రోడ్డుపై పారుతున్న మురుగు
- శిథిలమైన మ్యాన్‌హోల్స్

కుత్బుల్లాపూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజలు సమస్యలతో సమతమవుతున్నారు. ఎక్కడ చూసినా పారిశుధ్య సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-1లో మ్యాన్‌హోల్‌పై నుంచి భారీ వాహనాలు వెళ్లడంతో శిథిలమైంది. దీంతో స్థానికులు ప్రమాదాలు జరగకుండా బండరాళ్లను హెచ్చరిక బోర్డుగా పెట్టుకున్నారు. సాయినగర్ నుంచి శివారెడ్డి నగర్ వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. వాజ్‌పాయినగర్ మొదటిరోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా మారింది. ప్రసూననగర్‌లోని సీనియర్ సిటిజన్ భవన్ రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరు లీకవుతూ రోడ్డు మీద పారుతోంది. మురుగుతో దుర్వాసన వెదజల్లుతోందని, మరమ్మతులు చేయాలని కాలనీ వాసులు అధికారులను కోరినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

పరిష్కారం చూపుతాం

ఈ విషయంపై ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా... సంబంధిత కాలనీలలో ఉన్న సమస్యలను తెలుసుకుంటాం. త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు.

కెమికల్ ట్యాంకర్ సీజ్

- పోలీసుల అండదండలతోనే డంపింగ్
- స్థానికుల ఆరోపణ



కెమికల్ ట్యాంకర్‌ను అడ్డుకుని పోలీసులకు అప్పగించిన స్థానికులు

దుండిగల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నగర శివార్లలోని దుండిగల్ తాండా ప్రాంతంలో కెమికల్ డంపింగ్‌కు పాల్పడుతున్న ఓ ముఠాను స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు కెమికల్ ట్యాంకర్‌ను సీజ్‌చేసి పీసీబీ అధికారులకు అప్పగించారు. ఆదివారం ఉదయం దుండిగల్ తాండా-2 ప్రాంతంలోని భవాని డాబా సమీపంలో కెమికల్ వ్యర్థాలతో నిండిన ట్యాంకర్‌ను నిలిపి నాలాలో వదలడానికి యత్నిస్తుండగా స్థానికులు గుర్తించి పట్టుకుని, పోలీసులకు సమాచారమందించారు. దుండిగల్ పోలీసులు డ్రైవర్ జె.శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని, తర్వాత లారీ ఓనర్ హన్మంతును కూడా అరెస్ట్ చేశారు. వీరంతా దుండిగల్ తాండా వాసులు. యజమానుల ఆదేశాల మేరకు జె.శ్రీకాంత్, మరో డ్రైవర్ పవన్‌లు కంపెనీల నుంచి కెమికల్ వ్యర్థాలను సేకరించి గత కొంత కాలంగా డంపింగ్‌కు పాల్పడుతున్నారు. ఆదివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుపడటంతో లారీని సీజ్‌చేశారు. పీసీబీ ఈఈ రాజేందర్ ఆదేశాల మేరకు ఎనలిస్ట్ రాకేష్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని దుండిగల్ రాంకీలో వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు తరలించారు. అదేవిధంగా సూరారంకాలనీకి చెందిన ఓ ఇద్దరు ఇదే ప్రాంతంలో డంపింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. బాలానగర్, జీడిమెట్ల ప్రాంతంలో పోలీసుల అండదండలతో జోరుగా డంపింగ్‌కు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సంఘీభావ సభ పోస్టర్ ఆవిష్కరణ

ఖైల్‌కాలనీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకు మేధావుల సంఘీభావ సభ పోస్టర్‌ను బీహెచ్‌ఈఎల్ ఎస్సీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సురేందర్, మాదిగ ఉద్యోగుల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు మందా దేవేందర్‌తో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఈ నెల 11న ఠాగూర్ ఆడిటోరియం ఉస్మానియా కళాశాలలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. ప్రతి మాదిగ ముందుకు రావాలని బీహెచ్‌ఈఎల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ కోరారు.

కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు లక్ష్మన్న, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు శాగంటి అయోధ్య, భెల్ ఉద్యోగులు నరేందర్, వినోద్, శ్రీకాంత్, జ్ఞానానందం, సందీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు
- రూ. 15350 నగదు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం

బాలానగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి వినాయకనగర్ బాలానగర్ పోలీసులు ఆదివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎస్సై రామనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 7 సెల్ ఫోన్లు, రూ.15350 నగదును స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ సీఐ నరసింహరాజు ఆదేశాల మేరకు ఏడుగురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.23, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.30, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.11, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.41, ఆలుగడ్డ రూ.25, కీర రూ.19, దోసకాయ రూ.21, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.55, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.44, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.40, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వసంతనగర్, బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ల పరిధిలో సోమవారం లైన్స్ మెయింటనెన్స్, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈలు వాణి, భీమాలింగప్ప వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కేపీహెచ్‌బీ ఆరోఫేజ్, ఏడోఫేజ్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇందూ అపార్ట్‌మెంట్, విల్లా, లోధా మెరీడియన్, బెలీజా, ఆర్టీఏ రోడ్డు, కైత్లాపూర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో..

- **అల్లాపూర్:** అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఎల్.సి. (లైన్ క్లియర్) పనుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శాఖ ఏ.ఈ.రాకేష్ గౌడ్ తెలిపారు. 11 కేవీ ఫీడర్ మైహోమ్ పరిధిలోని సీజీఆర్ స్కూల్, బొల్లినేని హోమ్స్ ప్రాంతాల్లో, 11కేవీ అయ్యప్ప సొసైటీ ఫీడర్ పరిధిల్లో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్న1:30 వరకు అంతరాయం ఉండనుంది. 11 కేవీ పర్వత్ నగర్ ఫీడర్ పరిధిలోని వివేకానంద నగర్, పర్వత్ నగర్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 11 కేవీ వివేకానందనగర్ ఫీడర్ పరిధిలోని వివేకానంద నగర్‌ల్లో ఉదయం 11:30 నుంచి 1:30 వరకు విద్యుత్ ఉండదని రాయేష్ తెలిపారు.

హెచ్‌సీయూలో తృణధాన్యాలపై అవగాహన సదస్సు

హైదరాబాద్ సిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు తృణధాన్యాల ఆవశ్యకతను వివరించేందుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆదివారం 'మిల్లెట్ ఉటోపియా' పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూ మాజీ వీసీ ప్రొఫెసర్ అప్పారావు మాట్లాడుతూ.. తృణధాన్యాలు తినడంవల్ల ఆరోగ్య సమస్యలు రావన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ మిల్లెట్ రీసెర్చ్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ రాజగోపాల్‌తో పాటు 50 స్కూళ్లకు చెందిన 1358 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య



హత్యకు గురైన వ్యక్తి

మియాపూర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఓ గుర్తుతెలియని వ్యక్తిని బండరాయితో మోది దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం హఫీజ్‌పేట రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఓ గుర్తుతెలియని వ్యక్తిని సిమెంటు ఇటుకతో తలపై కొట్టి దారుణంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి చుట్టుపక్కల వారిని విచారించి మృతుడికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు



ముగ్గులు పరిశీలిస్తున్న అతిథులు, న్యాయనిర్ణేతలు







అతిథుల నుంచి బహుమతులు అందుకుంటున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలు లక్ష్మీప్రసన్న, దాసరి మల్లీశ్వరి, లాడి జనని

ముగ్గుతెచ్చిన సంక్రాంతి శోభ

● ఏబీఎన్ -ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు విశేష స్పందన ● భారీ సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు ● సందడిగా పీజేఆర్ స్టేడియం



ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత తాండ్రలక్ష్మీ ప్రసన్న



ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో విజేత దాసరి మల్లీశ్వరి



తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో విజేత లాడి జనని

శేరిలింగంపల్లి జోన్‌బృందం, జనవరి5(ఆంధ్రజ్యోతి): సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగు కాకుండా భవిష్యత్ తరాలకు అందించే విధంగా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఏబీఎన్-ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అభినందనీయమని మియాపూర్ డివిజన్ ఏసీపీ నరసింహారావు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి జోన్ పరిధి చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు, గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)లో 120మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫార్మర్ నేషనల్ లాన్ టెన్నిస్ ప్లేయర్ నిమ్మల సింధు, న్యాయనిర్ణేతలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు విజయలక్ష్మి హాజరు కాగా మియాపూర్ హఫీజ్‌పేట గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, బిల్డర్ నిమ్మల దాత్రినాథ్‌గౌడ్ సౌజన్యంతో విజేతలకు నగదు బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహ బహుమతులు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏసీపీ నరసింహరావు మాట్లాడుతూ... ఇంటి ముందు ముగ్గులు వేయడం ఆనంద దాయకంతో పాటు దేవతామూర్తులను ఇంట్లోకి ఆహ్వానించేందుకు శుభసూచికంగా నిలుస్తాయన్నారు. అనాదిగా వస్తున్న ముగ్గులు వేసే సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలన్నారు. అనంతరం సింధు మాట్లాడుతూ... సంస్కృతి సంప్రదాయాలను చిన్నారులకు బాల్యదశ నుంచే అలవర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. చదువుతో పాటు విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించేందుకు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

ఇలాంటి కార్యక్రమాలకు తాము సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆచార్య విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఆత్మకు ముగ్గులు వేసే పనికి అవినాభావ సంబంధం ఉందని మనస్సులో ఆలోచనను శారీరకంగా ముగ్గులు వేసే విధానం మహిళలకే చెందుతుందన్నారు. అనాది కాలం నుండి హిందు సంప్రదాయంలో ముగ్గుల ద్వారానే వేడుకలు, వివాహాలు, శుభకార్యాలు శోభ సంతరించుకుంటాయన్నారు. మహిళలు వేసే ముగ్గులకు ఆకాశాంలో ఉన్న నక్షత్రాలకు ప్రతిరూపమే ముగ్గులన్నారు. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' వారు ప్రతి సంవత్సరం ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన మహిళలు, యువత, సందర్శకులతో పీజేఆర్ స్టేడియం సంక్రాంతి శోభతో సందడిగా మారింది. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సురేంద్ర నాథ్‌గౌడ్, ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ శేఖర్, ఆంధ్రజ్యోతి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కె.శ్రీనివాస్‌గౌడ్, రిపోర్టర్లు దారుగుపల్లి సత్యనారాయణ, కె.అశోక్‌యాదవ్, జె.మల్లేశ్, ఫొటోగ్రాఫర్ ఆర్.కుమార్ తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో మొదటి బహుమతి విజేత తాండ్ర లక్ష్మీ ప్రసన్నకు రూ.6000, ద్వితీయ బహుమతి విజేత దాసరి మల్లీశ్వరికి రూ.4000, తృతీయ బహుమతి గెలిచిన లాడి జననికి రూ. 3000 అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.



ముఖ్యఅతిథి ఏసీపీ నరసింహారావుతో ఆంధ్రజ్యోతి బృందం

పల్లె వాతావరణాన్ని తలపించింది

బాల్యదశ నుంచే చిన్నారుల్లో ముగ్గులపై ఆసక్తిని పెంచేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి. మా అమ్మ, పిన్ని ముగ్గులు వేస్తున్న సందర్భంలో నేను కూడా వేయాలనే ఆశక్తి చిన్ననాటి నుంచి ఉంది. నాటి నుంచి ఇంటి ముందు ముగ్గులు వేస్తున్నారు. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొనడం పల్లె వాతావరణాన్ని తలపించింది. మొదటి సారి పాల్గొన్న తనకు మొదటి బహుమతి రావడం సంతోషంగా ఉంది.

- తాండ్ర లక్ష్మీప్రసన్న, ప్రథమ బహుమతి విజేత, మారుతిహిల్స్ చందానగర్

రోజూ ముగ్గులు వేస్తాను..

ఈ పోటీలు మహిళలను ముగ్గుల వేసేందుకు ప్రోత్సహించేలా ఉన్నాయి. నేను డిగ్రీ పూర్తి చేశాను. ప్రతి రోజూ ఇంటి ముందు ముగ్గులు వేస్తాను. అందుకు మా నాన్నమ్మ స్ఫూర్తి. చిన్నప్పుడు అమ్మ, నానమ్మ రోజూ పేడతో కలాపు చల్లి ముగ్గులు వేసేవారు. అదేనాకు స్ఫూర్తినిచ్చింది. పోటీల్లో ద్వితీయ స్థానం రావడం ఆనందంగా ఉంది. మహిళలు సంప్రదాయాలను భావితరాలు అందించాలన్న సంకల్పం గొప్పగా ఉంది. ఆంధ్రజ్యోతికి ధన్యవాదాలు

- దాసరి మల్లీశ్వరి, ద్వితీయ బహుమతి విజేత, ఆర్టీసీకాలనీ



వరదనీటి కాల్వ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

వరదనీటి కాల్వ పనులు పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట్‌రోడ్డు హోలిస్టిక్ ఆస్పత్రి వద్ద చేపడుతున్న వరద నీటికాలువ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కాలనీల్లో ప్రజల నుంచి వచ్చిన వినతులు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకొని డివిజన్‌లో అత్యవసరం ఉన్నచోట పనులు పూర్తిచేస్తామని అన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా పనులు జరుగుతున్న సమయంలో ట్రాఫిక్ మళ్లింపు చేయడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలతో పాటించాలని అధికారులకు సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, డివిజన్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



సంఘీభావ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సీ అసోసియేషన్ సభ్యులు

సంఘీభావ సభ పోస్టర్ ఆవిష్కరణ

ఖైల్‌కాలనీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకు మేధావుల సంఘీభావ సభ పోస్టర్‌ను బీహెచ్ఈఎల్ ఎస్సీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సురేందర్, మాదిగ ఉద్యోగుల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు మందా దేవేందర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఈ నెల 11న ఠాగూర్ ఆడిటోరియం ఉస్మానియా కళాశాలలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. ప్రతి మాదిగ ముందుకు రావాలని బీహెచ్ఈఎల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు లక్ష్మన్న, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు శాగంటి అయోధ్య, భెల్ ఉద్యోగులు నరేందర్, వినోద్, శ్రీకాంత్, జ్ఞానానందం, సందీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10 నుంచి 2గంటల వరకు జయనగర్, విజయనగర్, శుభోదయకాలనీ, నవోదయ కాలనీ, తులసీవనం. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు వీవీనగర్, చక్రధర్‌నగర్, ధరణినగర్, ఆదిత్యాకాలనీ, ఆల్విన్‌కాలనీ, ఫేజ్-2లో విద్యుత్ ఉండదన్నారు.

● హెచ్ఎంటీహిల్స్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి 1గంట వరకు వెస్ట్రన్‌హిల్స్, అడ్డగుట్టలో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు అడ్డగుట్ట రోడ్డు నంబర్ 1 నుంచి 7 వరకు ఎన్టీఆర్‌నగర్, పీజేఆర్‌నగర్, జన్మభూమినగర్, కమలమ్మకాలనీ, శివమ్మకాలనీ, చంద్రమ్మకాలనీ, మహవీర్‌కాలనీ, సుభాష్‌చంద్రబోస్‌కాలనీ, మహంకాళినగర్, ఇంద్రహిల్స్‌నగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎమ్మెల్యే గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రగతినగర్ కాలనీ వాసులు



ఎమ్మెల్యే గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ సీనియర్ నాయకులు ఉట్ల కృష్ణ, వినోద్‌రావు, రఘునాథ్‌రెడ్డి

హైదర్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రగతినగర్ కాలనీ వాసులు ఆదివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రగతినగర్‌కాలనీ వాసులు తిరుపతిరావు, సింహాచలం, భీమరావు, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, అప్పారావు, కేశవరావు, రెడ్డి మోహన్, పోలయ్య, వడ్ల చారి, ప్రేమ్ రాజు, రాము, రవికుమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● ఎమ్మెల్యే గాంధీని మాజీ కౌన్సిలర్ రఘుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఉట్ల కృష్ణ, వినోద్‌రావు, రఘునాథ్‌రెడ్డి, రాంచందర్ రెడ్డి, గోవర్ధన్, చాంద్ పాషా, యాదగిరి సుబ్బయ్య యాదవ్, శారదమ్మ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



తులసి పూజల్లో పాల్గొన్న మహిళలు

రామాలయంలో తులసీ పూజ

ఖైల్‌కాలనీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): భెల్ ఎంఐజీ కాలనీలోని రామాలయంలో ఆదివారం నిత్య పూజలతో పాటు తులసి పూజలు ఘనంగా జరిగాయి. శ్రీలక్ష్మణ సమేత సీతారామచంద్రస్వామి మూల మూర్తులకు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. అనంతరం తులసీ పూజలు జరగగా, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో లక్ష చామంతులతో అలంకరణ

వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీవెంకటేశ్వర, యోగేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ధనుర్మాస విశేష ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీగోదా సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారికి లక్ష చామంతులతో విశేష అర్చన ఘనంగా జరిగింది. అన్న సమారాధనలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కర్ణాటక సంగీత ప్రదర్శనతో ఆకట్టుకున్న హాసిని



కర్ణాటక సంగీత ప్రదర్శన ఇస్తున్న హాసిని



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

రాయదుర్గం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సాన్ డియాగో, కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్న తెలుగు కుటుంబానికి చెందిన 15 ఏళ్ల హాసిని భట్టిప్రోలు గచ్చిబౌలిలో తన మొదటి కర్ణాటక సంగీత ప్రదర్శనను ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖమంత్రి శ్రీధర్‌బాబు, హాసిని తాత, సిగ్నిటి టెక్నాలజీస్ మాజీ చైర్మన్ సీవీ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాసిని ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. 10వ గ్రేడ్ విద్యార్థిని అయిన హాసిని తన పాఠశాలలో ట్రై-ఎం మ్యూజిక్ ఆనర్ సొసైటీ, మాడ్రిగల్స్ ఆనర్స్ క్వైర్ ప్రోగ్రామ్ సభ్యురాలు. కార్యక్రమంలో హాసిని అమ్మమ్మ రాజేశ్వరి చక్కిలం, తల్లిదండ్రులు పద్మజ, పవన్ భట్టిప్రోలుతో పాటు పలువురు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న రమణాచారి తదితరులు

'యువభారతి' ప్రపంచ స్థాయికి ఎదగాలి

● కేవీ రమణాచారి

ఖైరతాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తున్న యువభారతి ప్రపంచ మహాసభలను నిర్వహించే స్థాయికి ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు, సాహితీవేత్త కేవీ రమణాచారి అన్నారు. యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, సత్కళాభారతి, ఐఐఎంసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సైఫాబాద్ ఐఐఎంసీ కళాశాలలో మూడో తెలుగు వెలుగు సమాఖ్య సమావేశం జరిగింది. సత్కళాభారతి వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ.. నేటి పిల్లల్లో తెలుగు భాషపై మక్కువ తగ్గుతోందని, ఏఐ రాకతో వారిలో ఆలోచించే నైపుణ్యం తగ్గుతోందన్నారు. ఐఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ మాట్లాడుతూ.. మొదట 12 సంస్థలతో ప్రారంభమైన తెలుగు వెలుగు కార్యక్రమంలో నేడు 28 సంస్థలు చేరడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్, సభాధ్యక్షులు ప్రొఫెసర్ వంగపల్లి విశ్వనాథం, యువభారతి అధ్యక్షులు ఆచార్య ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.



అగ్నికుల క్షత్రియ యూత్‌వారి 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

2025 క్యాలెండర్ ఆవిష్కరణ

మియాపూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అగ్నికుల క్షత్రియ యూత్ వారి నూతన సంవత్సరం -2025 క్యాలెండర్‌ను ఆదివారం క్షత్రియ యూత్ సభ్యులతో కలిసి మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గంగాధర్‌రావు, అగ్నికుల క్షత్రియ యూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శాంతారావు, తిరుపతిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోదండరావు, భాస్కర్‌రావు, కృష్ణారావు, కోదండ కృష్ణ, నరేంద్రవర్మ, రుద్రమూర్తి, ఆనందరావు, తాతారావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గు వేసిన మహిళలతో మాట్లాడుతున్న
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు, అతిథులు

ముగ్గుతెచ్చిన సంక్రాంతి శోభ



విజేతలకు నగదు బహుమతులు అందజేస్తున్న
ఎస్సై శ్రీలతారెడ్డి, న్యాయనిర్ణేతలు, ఆంధ్రజ్యోతి బృందం

- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన
- భారీ సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు
- సందడిగా కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్‌ఎంసీ గ్రౌండ్
- ముగ్గులను పరిచయం చేసిందే ఏబీఎన్-ఆంధ్రజ్యోతి : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





రంగవల్లులతో కళకళలాడుతున్న గ్రౌండ్

కూకట్‌పల్లి జోన్ బృందం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పట్టణాలు, నగరాల్లోని ప్రజలకు ముగ్గులు వేయాల్సిన అవశ్యకత గురించే ప్రచారం కల్పింది మొట్టమొదటగా 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' అని చెప్పొచ్చని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు, గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలో 100మంది పాల్గొన్నారు. కార్యక్రమానికి కార్పొరేటర్ మంద డి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రతి డివిజన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. కనుమరుగవుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేస్తున్న కృషి అభినందనీయమని, ఇందులో తాము భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పల్లెల్లో కనిపించేముగ్గులు హైదరాబాద్ నగరంలో ఇలా వేడయం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు సంస్కృతి, సంప్రదయాలను పరిచయం చేయాలంటే ఇటువంటి ముగ్గుల పోటీలు అన్నీ ప్రాంతాల్లో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సిటీబ్యూరో ఇన్‌చార్జి చామర్తి మురళి, డిప్యూటీ చీఫ్ సబ్‌ఎడిటర్ కల్యాణ్ దాస్, స్టాఫ్ రిపోర్టర్ కృష్ణయ్య, కూకట్‌పల్లి జోన్ ఇన్‌చార్జి శేఖర్, రిపోర్టర్లు రావెళ్ల హరిబాబు, గింజుపల్లి వేణుమాధవ్, వీఆర్ ప్రసాద్, వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి, రత్నదాస్, సైదులు, అశోక్‌కుమార్, మల్లేష్, హరికృష్ణ, ప్రకటనల విభాగం నుంచి చందలూరి హరిబాబు, కొత్తపల్లి పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరూ విజేతలే...

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న, ముగ్గుల వేసిన ప్రతి ఒక్కరూ విజేతలే అని ప్రత్యేక ఆహ్వానితురాలు కేపీహెచ్‌బీ ఎస్‌ఐ శ్రీలతారెడ్డి, ముగ్గుల పోటీల న్యాయనిర్ణేతలు డాక్టర్ కొల్లి శిరీష, యోగా టీచర్, సోషల్ అక్టివిస్ట్ ఉప్పల పాటి అమ్రితవల్లి, సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్, అడ్వైజరి ప్యానల్ మెంబర్ బసవోజు రేవతి అన్నారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. 100కిపైగా వేసిన ముగ్గులు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. సంక్రాంతి పండగ ఉట్టిపడేలా చెరుకుగడలు. ఎండ్లబండ్లు, గాలిపటాలు. గంగిరెద్దులు.. అమ్మవారి చిత్రపటం పలురకాల రంగులతో వేసిన ముగ్గులతో ఆటస్థల ప్రాంగణమంత నిండిపోయింది. ముగ్గుల పోటీకి హాజరైన న్యాయనిర్ణేతలు మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ బావితరాలకు మన పండుగలను తెలియజేస్తున్న 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' కృషి అభినందనీయమన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రథమ విజేతగా సాయిని శ్యామల రూ. 6వేలు, ద్వితీయ బహుమతి భార్గవి రూ. 4వేలు, తృతీయ బహుమతి ఏ. సరిత రూ. 3 వేలతో పాటు మరికొందరికి కన్సలేషన్ బహుమతులు అందజేశారు.

ఆనందంగా ఉంది



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది. గతంలో కూడా 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నాను. గతంలో తృతీయ బహుమతి కూడా అందుకున్నాను. ఈసారి పోటీల్లో చాలా మంది చక్కగా వేశారు. అయినప్పటికీ పోటీల్లో తొలి విజేతగా నిలవడం ఎంతో సంతోషంగా ఉంది.

- సాయిని శ్యామల, గాజులరామారం

సంక్రాంతి పండగ ఉట్టిపడేలా



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ప్రతిఏడాది నిర్వహిస్తున్న పోటీల్లో పాల్గొంటున్నాను. సంక్రాంతి పండగ ఉట్టిపడేలా వేసిన ముగ్గులకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నందున దానికి అనుగుణంగానే ముగ్గు వేశాను. ముగ్గును చూడగానే సంక్రాంతి పండగ తలపించేలా ఉండడంతో పోటీల్లో ద్వితీయ బహుమతి వచ్చింది. గతంలో మొదటి బహుమతి కూడా అందుకున్నారు. క్రమం తప్పకుండా పోటీలు నిర్వహిస్తున్న 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' కృషి అభినందనీయం

- సీహెచ్. భార్గవి, బాలనగర్

ముగ్గుల పోటీల్లో ప్రతి ఏడాది పాల్గొంటా..



ఏబీఎన్- ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో ప్రతి సంవత్సరం పాల్గొంటాను. ముగ్గుల పోటీల్లో తీవ్ర పోటీ ఉన్నప్పటికీ సంక్రాతి పండగా ముగ్గులో కనిపించేలా కృషి చేశాను. నాతో పాటు పోటీకి వచ్చిన మహిళలు కొంతమంది చాలా చక్కగా ముగ్గులు వేశారు. అయినప్పటికీ నాకు తృతీయ బహంతి రావడం సంతోషంగా ఉంది. ముగ్గుల పోటీలు ప్రతి ఏడాది ఇలానే కొనసాగించాలని కోరుకుంటున్నాను.

- ఏ. సరిత, కూకట్‌పల్లి ఆస్బెస్టస్ కాలనీ



బహుమతులను అందజేస్తున్న భరత్ సింహారెడ్డి

పండుగల విశిష్టతను యువతకు తెలియజేయాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : పండుగల విశిష్టతను నేటి యువతీ యువకులకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డి కాలనీ ఫేజ్-1 అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగోలి పోటీలను కాలనీలో నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్, వెంకటేశ్వర కాలనీ ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, కరుణాకర్ రెడ్డి, విజయ్, ప్రతాప్, మహిళలు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో

యువత క్రీడలను అలవర్చుకోవాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల గ్రామంలో నిర్వహించిన హనుమాన్ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులకు చదువు ఎంత ముఖ్యమో, ఆటలూ ముఖ్యమన్నారు. ఆటల పోటీలు ఎక్కడ నిర్వహించినా యువకులు పాల్గొని, తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలప్ప, యశ్వంత్, చక్రీ, రమేష్, మహేష్, శివ పాల్గొన్నారు.



అసోసియేషన్ సభ్యుల ఎన్నిక

జీడిమెట్ల డివిజన్‌లోని ఎన్‌సీఎల్ ఎన్‌క్లేవ్ సౌత్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడుగా ఎంఎస్‌ఆర్ ఎస్ రాజు(నానిబాబు), ఉపాధ్యక్షుడు కె.సాంబశివరాజు, సెక్రటరీ టీవీ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ సాయిబాబా, ట్రెజరర్ టి.వేణు మాధవ్‌లను కాలనీవాసులు ఎన్నుకున్నారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ, కైలాస్‌హిల్స్, శంషీగూడ ఫీడర్ల మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ ఉండదని ఏఈ చైతన్య భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహదేవపురం, బాలయ్య బస్తీ, శిరిడీ హిల్స్, కైలాస్‌హిల్స్, ఐశ్వర్య ఎస్టేట్స్ ప్రాగాటూల్స్, నందిని హిల్స్, మహాదేవపురం వార్డు కార్యాలయం లైన్‌లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమస్యలతో సతమతం

- పట్టించుకోని అధికారులు
- రోడ్డుపై పారుతున్న మురుగు
- శిథిలమైన మ్యాన్‌హోల్స్

కుత్బుల్లాపూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజలు సమస్యలతో సమతమవుతున్నారు. ఎక్కడ చూసినా పారిశుధ్య సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-1లో మ్యాన్‌హోల్‌పై నుంచి భారీ వాహనాలు వెళ్లడంతో శిథిలమైంది. దీంతో స్థానికులు ప్రమాదాలు జరగకుండా బండరాళ్లను హెచ్చరిక బోర్డుగా పెట్టుకున్నారు. సాయినగర్ నుంచి శివారెడ్డినగర్ వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. అదేవిధంగా వాజ్‌పాయినగర్ మొదటిరోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా మారింది.

ప్రసూననగర్‌లోని సీనియర్ సిటిజన్ భవన్ రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరు లీకవుతూ రోడ్డు మీద పారుతోంది. మురుగుతో దుర్వాసన వెదజల్లుతోందని, మరమ్మతులు చేయాలని కాలనీ వాసులు అధికారులను కోరినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

పరిష్కారం చూపుతాం

ఈ విషయంపై ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా... సంబంధిత కాలనీలలో ఉన్న సమస్యలను తెలుసుకుంటాం. త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు.



సాయినగర్‌లో గుంతలుగా మారిన రోడ్డు



పద్మానగర్‌లో కుంగిన మ్యాన్‌హోల్

కెమికల్ ట్యాంకర్ సీజ్

- పోలీసుల అండదండలతోనే డంపింగ్
- స్థానికుల ఆరోపణ



కెమికల్ ట్యాంకర్‌ను అడ్డుకుని
పోలీసులకు అప్పగించిన స్థానికులు

దుండిగల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నగర శివార్లలోని దుండిగల్ తాండా ప్రాంతంలో కెమికల్ డంపింగ్‌కు పాల్పడుతున్న ఓ ముఠాను స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు కెమికల్ ట్యాంకర్‌ను సీజ్‌చేసి పీసీబీ అధికారులకు అప్పగించారు. ఆదివారం ఉదయం దుండిగల్ తాండా-2 ప్రాంతంలోని భవాని డాబా సమీపంలో కెమికల్ వ్యర్థాలతో నిండిన ట్యాంకర్‌ను నిలిపి నాలాలో వదలడానికి యత్నిస్తుండగా స్థానికులు గుర్తించి పట్టుకుని, పోలీసులకు సమాచారమందించారు. దుండిగల్ పోలీసులు డ్రైవర్ జె.శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని, తర్వాత లారీ ఓనర్ హన్మంతును కూడా అరెస్ట్ చేశారు. వీరంతా దుండిగల్ తాండా వాసులు. యజమానుల ఆదేశాల మేరకు జె.శ్రీకాంత్, మరో డ్రైవర్ పవన్‌లు కంపెనీల నుంచి కెమికల్ వ్యర్థాలను సేకరించి గత కొంత కాలంగా డంపింగ్‌కు పాల్పడుతున్నారు. ఆదివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుపడటంతో లారీని సీజ్‌చేశారు. పీసీబీ ఈఈ రాజేందర్ ఆదేశాల మేరకు ఎనలిస్ట్ రాకేష్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని దుండిగల్ రాంకీలో వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు తరలించారు. అదే విధంగా సూరారంకాలనీకి చెందిన ఓ ఇద్దరు ఇదే ప్రాంతంలో డంపింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. బాలానగర్, జీడిమెట్ల ప్రాంతంలో పోలీసుల అండదండలతో జోరుగా డంపింగ్‌కు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తృణధాన్యాలపై అవగాహన సదస్సు

హైదరాబాద్ సిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు తృణధాన్యాల ఆవశ్యకతను వివరించేందుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆదివా రం 'మిల్లెట్ ఉటోపియా' పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూ మాజీ వీసీ ప్రొఫెసర్ అప్పారావు మాట్లాడుతూ.. తృణధాన్యాలు తినడంవల్ల ఆరోగ్య సమస్యలు రావన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ మిల్లెట్ రీసెర్చ్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ రాజగోపాల్‌తో పాటు 50 స్కూళ్లకు చెందిన 1358 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య

మియాపూర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఓ గుర్తుతెలియని వ్యక్తిని బండరాయితో మోది దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం హఫీజ్‌పేట రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఓ గుర్తుతెలియని వ్యక్తిని సిమెంటు ఇటుకతో తలపై కొట్టి దారుణంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి చుట్టుపక్కల వారిని విచారించి మృతుడికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.



వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల కాలనీలకు చెందిన పలువురు అసోసియేషన్ సభ్యులు జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్‌ను దాదాపు రూ. 6వేల కోట్లతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని, మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసి, ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేమారెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, ట్రెజరర్ అరవింద్, బీహెచ్ఎల్ విస్టా రెసిడెన్షియల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, కోశాధికారి అమరేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

చిత్తారమ్మదేవి జాతరకు ఏర్పాట్లు: అంతయ్యగౌడ్



చిత్తారమ్మదేవి

షాపూర్‌నగర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): గాజులరామారంలో ఈ నెల 17 నుంచి 25వరకు జరగనున్న శ్రీచిత్తారమ్మ జాతరకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్ అన్నారు. ఆదివారం గుడి వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అమ్మవారి జాతర ప్రతి సంవత్సరం మాదిరిగానే జరుగుతుందని, ఈ సంవత్సరం జాతరకు ప్రత్యేకత ఉందన్నారు. జాతర ప్రారంభమై స్వర్ణోత్సవాలను జరుపుకొంటున్న సందర్భంగా జాతరను అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. అమ్మవారి చిన్న ప్రతిమతో ప్రారంభమైన జాతర అప్పట్లో ఒకరోజు, తర్వాత నాలుగు రోజులుగా దినిదినాభివృద్ధి చెంది, ప్రస్తుతం జాతర ఎనిమిదిరోజుల పాటు జరుగుతోందన్నారు. కావున భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కాగలరన్నారు.

పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు
- రూ. 15350 నగదు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం

బాలానగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి వినాయకనగర్ బాలానగర్ పోలీసులు ఆదివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎస్సై రామనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 7 సెల్ ఫోన్లు, రూ.15350 నగదును స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ సీఐ నరసింహరాజు ఆదేశాల మేరకు ఏడుగురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.